www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 19 మార్చి 2024




### వర్ధంతిని జయప్రదం చేయండి : డివైఎఫ్ఐ

**కడప అర్బన్ :** స్వాతంత్ర్య సమర యోధులు, విప్లవ వీరులు షహీద్‌భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి కార్యక్రమాలను జయ ప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కార్యాలయం లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన త్యాగ ధనులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ దేవ్‌లు అన్నారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో యువజన సంఘం, యువజన సమస్యలపై పోరాడుతున్నదన్నారు. అటు వంటి త్యాగధనుల వర్ధంతి ఈనెల 23న అన్నారు. వర్ధంతి కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా సదస్సులు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నా మన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందామని, విభజన హామీలు అమలు కోసం సంఘటితం అవుదామని అన్నారు. అమరుల వర్ధంతి కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

### పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

జిల్లాలో పదవతరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల పరిశీలకులు ఎం.వి.కృష్ణారెడ్డి, డిఇఒ అనురాధ తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 153 పరీక్షా కేంద్రాల్లో రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు 28,439 హాజరు కావాల్సి ఉండగా 27,616 మంది హాజరయ్యారు. 823 మంది గైర్హాజరయ్యారు. ఎడ్యురుఫ్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం 48 కేంద్రాలను పరిశీలించారు.

పరీక్షల పరిశీలకులు ఎం.వి.కృష్ణారెడ్డి గాంధీనగర్ ఉన్నత పాఠశాల కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 9 సమస్యాత్మక కేంద్రాలలో ప్రత్యేకంగి సిట్టింగ్ స్క్వాడ్ పాటు విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 153 సెంటర్లను పర్యవేక్షించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. 1,300 అబ్జర్వర్లను ఉన్నారని చెప్పారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.



విద్యార్థి హాల్‌టికెట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పరీక్ష కేంద్రాలలోకి విద్యార్థులకు 8.45 గంటలకే అనుమతించారు. మొదటి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రు కేంద్రాల వద్దకు అధిక సంఖ్యలో చేరుకున్నారు. ప్రతి ఒక్కరిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. **జమ్మలమడుగు రూరల్ :** పది పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జమ్మలమడుగు పట్టణంలో మొత్తం 1,526 మంది విద్యార్థులు హాజరు కావాలసి ఉండగా 1496 మంది హాజరయ్యారని ఎంఇఒ పి.వి.రమణారెడ్డి తెలిపారు. జమ్మలమడుగులో ఎనిమిది సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. **ఎండలో తల్లిదండ్రులు:** తమ పిల్లలు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లగా తల్లిదండ్రులు తల్లిదండ్రులు స్కూల్ బయట ఎండలో ఉన్నారు. నీడ లేక రోడ్డు వెంబడి నిలబడ్డారు. పాఠశాల బయట తల్లిదండ్రుల కోసం షామియానా వేయించాలని పలువురు కోరుతున్నారు. **పులివెందుల టౌన్ :** రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒ సంజీవ రాయుడు తెలిపారు. పట్టణంలో 9 సెంటర్లలో పరీక్షలు నిర్వహించగా, 1697 మంది విద్యార్థులు గాను, 11 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని ఆయన తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షల్లో భాగంగా పులివెందుల పట్టణంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓపెన్ స్కూల్ 800 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు. **ఎర్రగుంట్ల :** పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మండల వ్యాప్తంగా 17 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సోమవారం జరిగిన పదవ తరగతి మొదటి రోజు పరీక్ష సజావుగా జరిగింది. పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్గా ప్రొద్దుటూరు డిప్యూటీ ఇఒ కృష్ణప్ప, ఎర్రగుంట్ల డిప్యూటీ తహశీల్దార్ మాధవీలత, ఎంఇఒ శివప్రసాద్ విధులు నిర్వహించారు. చిలంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని 'సి' సెంటర్‌గా అధికారులు కేటాయించడంతో పోలీసు బందోబస్తును మిగిలిన కేంద్రాల కంటే అధికంగా ఏర్పాటు చేశారు. మొదటిరోజు పరీక్షకు మండల వ్యాప్తంగా 855 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 833 మంది హాజరయ్యారని ఎంఇఒ శివప్రసాద్ తెలిపారు. **సింహాద్రిపురం :** పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని కస్తూరిబా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింహాద్రిపురంలో పరీక్షలు నిర్వహించారు. 304 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 297 మంది హాజరైనట్లు ఎంఇఒ శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. **కొండాపురం :** మండల కేంద్రమైన కొండాపురంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఎంఇఒ ఓబులేసు మాట్లాడుతూ కొండాపురం జడ్పీహైస్కూలు, గురుకుల పాఠశాల, శివ సాయి హైస్కూల్ పరీక్షా కేంద్రాల్లో 485 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 481 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. **ముద్దనూరు :** పది పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని బాల, బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్షకు 339 మంది విద్యార్థులకుగాను నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ నాగేశ్వర్ నాయక్ తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 179 మంది విద్యార్థులకు 176 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 160 మందికి ఒక్క విద్యార్థి గైర్హాజరైనట్లు ఎంఇఒ తెలిపారు.



నోటీసు బోర్డులో రూమ్ నంబర్ చూసుంటున్న విద్యార్థులు



పరీక్ష కేంద్రంలో విద్యార్థులు

# పేదలకు ప్రభుత్వ భూమి పంచాలి : సిపిఎం

**ప్రజాశక్తి - బద్వేలు**

పేదలకు ప్రభుత్వ భూమి పంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచడమే నిజమైన దేశభక్తి అని తెలిపారు. భూమిలేని నిరుపేదలు గ్రామాల్లో కట్టు బానిసలుగా నూటికి 25 శాతం మంది జీవిస్తున్నారని వెల్లడించారు. పేదలపై పెద్దలు వాక్చాతుర్యంతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అభాండాలు వేస్తున్నారని ఆరోపించారు. భూమికోసం, ఇంటి స్థలం కోసం ప్రతిఘటన ఉద్యమాలతోనే ప్రజల నిజమైన సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ లాంటి మహానుభావులు పేదల అనుకూల అంశాలు చేర్చి, పేదలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు సమకూర్చడానికి, ప్రభుత్వ యంత్రాంగానికి అధికారాలు ఇస్తే, పేదల పక్షాన కాకుండా, అబ్జాదారులకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. నిస్వార్థపరులైన పాలకులు కనిపించడం లేదని, స్వేచ్ఛగా జరగాల్సిన ఎన్నికలు ధనస్వామ్యం అయిపోయాయని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా ప్రభుత్వ భూములు, ఇళ్ల స్థలాలు స్థలాలు పంచేవరకు ఉద్యమాలు ఆగవని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉన్న పేదలను సర్వే చేసి, అర్హుల లిస్టు ప్రకటించి, వారికి పట్టాలు, పక్కా బిల్డింగులు, కనీస మౌలిక సౌకర్యాలు మంజూరు చేయాలని కడప జిల్లా కలెక్టర్‌కు, బద్వేల్ ఆర్‌డిఒకు విజ్ఞప్తి చేశామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్న కబ్జాకోరులపై"ల్యాండ్ గ్రాబింగ్ కేసులు' రెవెన్యూ అధికారులు పెట్టటానికి ధైర్యం లేదని, పేదలు వేసుకున్న ప్రభుత్వ భూముల్లోని గుడిసెలను కూల్చడానికి, కాల్చడానికి, అక్రమ కేసులు బనాయించడానికి మాత్రం ధైర్యం ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఇది అధికార యంత్రాంగం దిగజారుడుతనానికి నిదర్శనమని, ఇప్పటికైనా తామిచ్చే భూకబ్జా నేర ప్రవృత్తి కలిగిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే భూకబ్జాదారుల భరతం వ్యవసాయ కార్మిక సంఘం పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బద్వేల్ రూరల్ మండలం సిపిఎం కన్వీనర్ బి.వెంకటేష్, గోపవరం మండలం రూరల్ సిపిఎం కన్వీనర్ పి.కదిరయ్య, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఈ.రమనయ్య, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్



మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న జెవివి జిల్లా నాయకులు

## ప్రశ్న ప్రగతికి మూలం : జెవివి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

శాస్త్రీయ అవగాహనతో మూఢనమ్మకాలను పారద్రోలవచ్చని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు టి. శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి వి. బాల బయన్న, సమతా విభాగ అధ్యక్షురాలు సునీత స్పష్టం చేశారు. సోమవారం యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ -4 ప్రోగ్రాం ఆఫీసర్, వైవీయూ మ్యాథమెటిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండలం మిట్టమీదపల్లెలో వారం రోజుల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతికత పూరోభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ఇంకా మూఢ నమ్మకాలు తగ్గలేదన్నారు. విద్యార్థులు ప్రశ్నించడాన్ని అలవాటుగా చేసుకోవాలని కోరారు. బాబాలు, మంత్రాలు, మాయలు పొట్టి బూటకాలని, వాటి వెనుక ఉన్న మోసాలను గుర్తించాలన్నారు. మూఢనమ్మకాల వెనుక ఉన్న వాస్తవాలను శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామస్తులు జన విజ్ఞాన వేదిక, వై వీ యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ డాక్టర్ సునీత సమన్వయం చేశారు. వాలంటీర్లు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**కలసపాడు :** మండలంలోని గంగాయపల్లి నుంచి శంఖవరం వరకు అన్ని గ్రామాలలో ఎన్నికల నియమావళి ప్రకారం ఎక్కడైనా పోస్టర్లు ,అభ్యర్థుల పేర్లు, ఫ్లెక్సీలు, ఇరు పార్టీల గుర్తులు ఉన్నట్లయితే, వాటిని తొలగించాలని ఎంపిడిఒ కోటేశ్వరరావు పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రస్తుత అధికార పార్టీ నాయకుల ఫోటోలు ఎక్కడైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే తొలగించాలని తెలిపారు. సచివాలయ పరిధిలో ఉన్న ఉద్యోగులుచ వాలంటీర్లు, ఎక్కడైనా ప్రచారాలు చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రానున్న ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ప్రశాంతంగా ఉండేటట్టు చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో జోరుగా మాస్ కాపీయింగ్ : ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

జిల్లా వ్యాప్తంగా ఈనెల 18 నుంచి ప్రారంభమైన ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జోరుగా కొనసాగుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నుంచి రూ.12 వేల నుంచి రూ.15 వేలు ప్రయివేట్ విద్యాసంస్థలు వసూలు చేశాయని పేర్కొన్నారు. మరో పక్క హాల్ టికెట్లు కావాలంటే వెయ్యి నుంచి రూ.2 వేలు వరకు, మెయింటినెన్స్ కోసం డబ్బులు చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని, ఫోన్ చేసి మరి విద్యార్థులను పీడించి వసూలు చేశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధన ప్రకారం ఫీజు తీసుకుని మిగతా డబ్బుని విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్న జిల్లా కో- ఆర్డినేటర్ వారిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఏం ఆర్థం దాగుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి అక్రమ వసూళ్లకు పాల్పడినవారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## వామపక్షాల సదస్సును జయప్రదం చేయాలి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించి మత సామరస్యాన్ని, దేశ సమైక్యతను రక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఉదయం 10 గంటలకు నగరంలోని చిలకల బావి వద్ద ఉన్న హోచిమెన్ భవన్‌లో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని పాతబస్టాండ్‌లో ఉన్న సిపిఎం కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరసత్వ సవరణ చట్టం రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధమని పేర్కొన్నారు. దేశంలో నివసిస్తున్న అన్ని వర్గాల ప్రజలు భారతీయులే అన్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజల మధ్య చీలికలు తెచ్చి, విచ్ఛిన్నానికి, వినాశనానికి ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సదస్సు సభాధ్యులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, ఉపన్యాసకులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు డబ్ల్యు రాము, ఆర్ఎస్పి జిల్లా కన్వీనర్ కె. సుబ్బరాయుడు, సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమొక్రసీ 2 జిల్లా కన్వీనర్ ఎం.అంకన్న, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కన్వీనర్ జి.రమణయ్య, ఏఐఎఫ్బి జిల్లా కన్వీనర్ జయవర్ధన్ పాల్గొంటారని తెలిపారు. సదస్సును విజయవంతం చేసేందుకు ప్రజానీకం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు చంద్రరెడ్డి, నాయకులు షాకీర్ హుస్సేన్, గౌస్ పీర్ పాల్గొన్నారు.

## అంజాద్‌బాషను సన్మానించిన పస్తం అంజి

**ప్రజాశక్తి - కడప**

వరుసగా మూడవసారి వైసిపి కడప అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీ చేసేందుకు సీటు దక్కించుకున్న అంజాద్‌బాషను సోమవారం బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైసిపి యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తప్పక మూడవసారి ఘన విజయం సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కడప వైసీపీ నగర్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, బిసిసెల్ జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య, యాసిన్ బాషా, రాముడు, తులసి కుమార్, ఆంజనేయులు, మంతయ్య, వెంకటేష్, బాలు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల పక్షపాతి వైఎస్ కుటుంబం

**ప్రజాశక్తి - కడప**

వైఎస్ కుటుంబం ముస్లిం మైనార్టీల పక్షపాతి అని వైసిపి గల్ఫ్, కువైట్ కన్వీనర్లు బీహెచ్. ఇలియాస్, ముమ్మడి బాలిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కువైట్‌లోని ఫర్వాణీయ ప్రాంతంలో ఉన్న నౌషాద్ హోటల్‌లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సభ్యులు షేక్ గఫార్, షా హుస్సేన్, రహమతుల్లా, ఆబూతురాబ్, అప్సర్ అలీ, మహబూబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప, రాజంపేట, కోడూరు, రాయచోటి ముస్లిం సోదరులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో షేక్ గఫార్, షేక్ రహమతుల్లా, సయ్యద్ సదారుద్దీన్ ఖాద్రి ( లక్కీ అజీస్ ), గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, గల్ఫ్ సలహాదారులు భారీ ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కళాశాలలను ఒంటిపూట నిర్వహించాలని వినతి

**ప్రజాశక్తి - కడప**

రాష్ట్రంలో ఎండ వేడిమి, వడగాలులను దృష్టిలో ఉంచుకొని విద్యా ర్థుల శ్రేయస్సు కోసం యోగి వేమన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశా లలను ఒంటిపూట నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జిసిటిఎ) ఉమ్మడి కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శశికాంత్ రెడ్డి, డాక్టర్ నీలయ్య ఉపకులపతి ఆచార్య సుధా కర్‌కు, కళాశాల డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య రఘుబాబుకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠశాలలకు, వివిధ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలకు ఇప్పటికే ఒంటిపూట నిర్వహించుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారని వీలైనంత త్వరగా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళా శాలలను ఒంటిపూట నిర్వ హించుకునే విధంగా ఆదేశాలను ఇవ్వాలని అన్నారు. జిసిటిఎ అధ్యక్షులు డాక్టర్ శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో 75 శాతంమార్కులతో రీసెర్చ్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు నేరుగా పిహెచ్‌డిలో ప్రవేశం కల్పిస్తున్న సందర్భంగా విద్యార్థులకు ఎక్స్‌టర్నల్ ప్రాక్టికల్స్ నిర్వహించకపోవడం శోచనీయమని, దీనివల్ల విద్యార్థులకు పరిశోధనలపై అవగాహన లేకుండా పోతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ నీలయ్య

# సమాజ అవసరాలను తీర్చేలా విద్యా విధానం

### వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

సమాజ అవసరాలను తీర్చేలా విద్యా విధానం రూపొందించాలని వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. యూనిసెఫ్, వైవీయూ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి, బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఐపి)' పై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయంలోని తాళ్లపాక అన్నమాచార్య సేనకాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అంతర్జాతీయ స్థాయి అవకాశాలు అందుకునేలా, సమాజంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం చూపేలా కరికులం ఉందన్నారు. విద్యార్థులు సమాజంలో భాగమని వారి వారి ప్రాజెక్టుల్లో భాగంగా గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు సమగ్ర అధ్యయనం చేయాలన్నారు. వీలైతే పరిష్కార మార్గాలను కూడా చూపాలని కోరారు. దేశ అభివృద్ధికి ఆటంకాలుగా మారిన సామాజిక రుగ్మతలను తొలగించే దిశగా అధ్యయనం సాగాలన్నారు. సమస్యలు ప్రభుత్వాల దష్టికి తీసుకెళ్లాలా అధ్యయన నివేదిక ఉండాలన్నారు. స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులలో చేరడం ద్వారా, ఇలాంటి శిక్షణలో భాగస్వామ్యలు కావడం ద్వారా నైపుణ్యాలను పెంపొందిం చుకోవచ్చన్నారు. ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్య, సమాజాభివృద్ధి, సామాజిక బాధ్యత , విద్యార్థి సంపూర్ణ ప్రగతి సాధించేలా జాతీయ విద్యా విధానం (ఎంఇపి)- 2020 ఉందన్నారు. సిడిసి ఆచార్య కె. రఘు బాబు మాట్లాడుతూ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. వైవీయూ కమ్యూనిటీ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ విసి సంపత్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. యునెసెఫ్ కన్సల్టెంట్ పి.స్వాతి మాట్లాడుతూ అసర్, ఫ్లైమ్, నాస్ నివేదికల గురించి వివరిస్తూ లాంగ్వేజ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ఆవశ్యకతను తెలిపారు.యునెసెఫ్ తెలంగాణ రాష్ట్ర కన్సల్టెంట్ శ్రావ్య 'ప్రేరణ మిత్ర' కరదీపిక గురించి అవగాహన కల్పించారు. శిక్షణ ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ ఏ అప్పారావు ప్రేరణ మిత్ర యాప్ గురించి తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఏ ఎమ్ ఓ ధనలక్ష్మి అభివృద్ధి ప్రాధాన్యత గురించి తెలిపారు. కార్యక్రమం లో జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




అతిథులను సన్మానిస్తున్న విసి సుధాకర్

## పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**కడప అర్బన్ :** నగరంలో విద్యార్థిని చితకబాదిన సంఘటన జిఆర్‌టిజివికె పాఠశాలలో చోటు చేసుకుందని, డిఇఒకు తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారని పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఎఐఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.జయవర్ధన్ అన్నారు. సోమవారం నగరంలోని పిఎస్‌యు రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నగరంలో జిఆర్‌టిజివికె పాఠశాల యాజమాన్యం ఆదివారం నిబంధనలకు విరుద్ధంగా డాన్స్ తరగతులు నిర్వహిస్తూ రాలేదని కారణంతో ఒకటవ తరగతి విద్యార్థిని పై యాజమాన్యం దాడి చేసిందని పేర్కొన్నారు. ఈ విషయంపై డిఇఒ అనురాధకు స్వయంగా వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన తెలిసి తెలియనట్లు వ్యవహరించడం సరైంది కాదని చెప్పారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి


**చెన్నూరు :** త్వరలో నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని సిఐ పార్థసారథి అన్నారు. సోమవారం ఉదయం మండలంలోని ఉప్పరపల్లె (సమస్యాత్మకమైన) గ్రామపంచాయతీ, కొక్కరాయపల్లెలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు సమస్యాత్మకమైన గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నారు. తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, పచ్చని గ్రామాలలో ఎలాంటి సమస్యలు పెట్టుకోకుండా అందరూ కలసి మెలసి అన్నదమ్ముల వల్లే ఉండాలన్నారు.

# ఒకే సారి రెండు చెవులకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ

### - తిరుమల ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ పి.సురేంద్ర బాబు వెల్లడి


**ప్రజాశక్తి - కడప అర్బన్**

రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా నగరంలోని తిరుమల హాస్పిటల్‌లో ఒకేరోజు ఒకేసారి ఎస్.అబ్దుల్ హబీబ్ (3) అనే చిన్నారికి రెండు చెవులకు ఒకేసారి బైనారల్ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. ఇలా చేయడం రాష్ట్రంలోనే మొట్టమొదటి సారి అని డాక్టర్ సురేంద్రబాబు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుకతోనే చెవిటి, మూగ చిన్నారికి తిరుమల హాస్పిటల్స్‌లో ఒకేసారి రెండు చెవులకు నిర్వహించిన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. సాధారణంగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ పిల్లలకు మూడేళ్లలోపే ఒక చెవికి చేస్తారని తెలిపారు. తదుపరి కొంతకాలం వ్యవధి తీసుకొని రెండవ చెవికి సర్జరీ చేస్తారని, ఇలా చేయడాన్ని సీక్వెన్షియల్ బైనారల్ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ అంటారని తెలిపారు. రాష్ట్రంలోనే ఇలా చేయడం తొలిసారి అని చెప్పారు. ఇలా చేయడం వల్ల అనేక వ్యయ ప్రయాసలు తగ్గడంతో పాటు సమయం కలిసి వస్తుందని అన్నారు. పుల్లంపేటకు చెందిన ఎస్. అబ్దుల్ వహాబ్ , రేష్మా ల కుమారుడైన అబ్దుల్ హబీబ్‌కు 5 గంటలపాటు శ్రమించి అనస్థీషియాలో ఉంచి విజయవంతంగా సర్జరీ చేశామన్నారు. మత్తు ఇవ్వడంలో అనస్థీషియా స్పెషలిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర సహకరించారని తెలిపారు. అలాగే రామాపురం మండలం సరస్వతి పేట హరిజనవాడకు చెందిన రెడ్డయ్య,నిర్మల కుమార్తె ప్రవల్లిక కు ఒక చెవికి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని జయప్రదంగా చేసినట్లు చెప్పారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఇరువురి చిన్నారులకు ఈ సర్జరీలను నిర్వహించమన్నారు. రాయలసీమలోనే కడప తిరుమల హాస్పిటల్ లో ఈ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం వారిద్దరు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని, త్వరలోనే ఇతర పిల్లల మాదిరి మాట్లాడడం, వినడం చేస్తారని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలు సంవత్సరం దాటాక మాట్లాడకపోవడం, మనం మాట్లాడితే వినపడకుండా ఉన్నట్లయితే వెంటనే ఇఎన్‌టి వైద్యుల్ని సంప్రదించాలని సూచించారు. తిరుమల హాస్పిటల్స్‌లో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీకి అవసరమైన అన్ని వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సదవకాశాన్ని రాయలసీమ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ప్రవల్లిక, అబ్దుల్ హబీబ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ తాము ఎన్నో చోట్ల తిరిగినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని తెలిపారు. డాక్టర్ సురేంద్రబాబు ఎంతో ఓపికగా తమ పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని ఉచితంగా నిర్వహించారని అందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



సర్జరీ చిన్నారులతో డాక్టర్ సురేంద్రబాబు





పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

## టిడిపిలో పలువురు చేరిక

**ప్రజాశక్తి - మైదుకూరు**

మైదుకూరు మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన పలువురు మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం స్వచ్ఛందంగా పార్టీలోకి చేరడం అభినందనీయమన్నారు. సమిష్టిగా కృషిచేసి పార్టీ విజయం ప్రభుత్వం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. చేరినవారిలో అమీర్ బాషా, నాగిరెడ్డి, దావూద్ బాషా, జాగీర్, మస్తాన్, సుబ్బరాయుడు, ముస్సీన్, నిసార్, ఫక్రుద్దీన్, బషీర్ ఉన్నారు. మారుతి, ఆకుల కృష్ణయ్య, సుబ్బరాయుడు, అక్బర్, రాజేష్ రఫీ, అన్వర్, నాయబ్ పాల్గొన్నారు.



బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భూపేష్, నాయకులు

## తిమ్మాపురంలో భూపేష్‌రెడ్డి పర్యటన

**ప్రజాశక్తి - కొండాపురం**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సోమవారం జమ్మలమడుగు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సోమవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. అందులోని పథకాలను వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. జమ్మలమడుగు అభివృద్ధికి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గోరెడ్డి బాబు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు పద్మజ, శివ, జగతి, తిమ్మాపురం గ్రామ నాయకులు, బాబురెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రమణయ్య, సర్పంచ్ వెంకట ప్రతాపుడు, రామ లింగారెడ్డి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

**పెద్దముడియం :** మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ, భార్య జ్యోత్స్న స్థానిక ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాగేశ్వరమ్మ, కులాయమ్మ, సిరిమల్లె, వరలక్ష్మి, రాజి, విజయలక్ష్మి, చెన్నారెడ్డి, కొండారెడ్డి, శేఖర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, తాహిర్, హబీబ్ బాషా, రఘురెడ్డి, శేఖర్, నాగరాజు, మల్లారెడ్డి, పుల్లారెడ్డి, శ్రీకాంత్, వెంకట కృష్ణయ్య, శ్రీధర్, శ్రీనివాసులు, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మల్లయ్య, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - చాపాడు**

మండలంలోని అయ్యవారిపల్లె గ్రామపంచాయతీ పరిధి రామచంద్రాపురం గ్రామానికి చెందిన చల్లపల్లి హనుమంతుకు సోమవారం టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. రోడ్డు ప్రమాదంలో హనుమంతుకు కాలు విరిగింది. ప్రొద్దుటూరులోని కల్యాణ ప్రసాద్‌రెడ్డి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. వారి కుటుంబ పరిస్థితి బాగాలేనందున పి.మునిశేఖర్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అయ్యవారిపల్లె గ్రామ సర్పంచ్ రహమతుల్లా, ఉపసర్పంచ్ నాగన్న, పి.రమణారెడ్డి పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న మునిశేఖర్‌రెడ్డి

## రేపు వెంకటేశ్వర స్వామి దేవస్థాన వార్షికోత్సవం

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

పట్టణ పరిధిలోని కోటటం రోడ్డులోని పద్మావతీపురంలో వెలసిన శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వడవ వార్షికోత్సవాన్ని ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కల్యాణం, గ్రామోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.

## వెండిధార పాత్ర వితరణ

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**



వెండిధార పాత్రను అందజేస్తున్న దాతలు

పులివెందుల మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం భక్తులైన కనుపర్తి రాము వారి సతీమణి కుసుమ సుగుణ రెండు కిలోల వెండిధార పాత్ర స్వామి వారికి సోమవారం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుధీర్ రెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు పొట్టిపాటి మాధవా చారి, నంగి సోమశేఖరయ్య, కాంబోజి మల్లికార్జున, మోట రాజశేఖర్, ఆకుల చంద్రావతి, వాణి, సూర్య లక్ష్మి, ఆలయ ఇఒ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మండల పరిధిలోని సుంకేసుల దళితవాడలో ఆదివారం రాత్రి జరిగిన విద్యుత్ ప్రమాదంలో చాట్ల ఓబులేసు మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు సోమవారం గ్రామానికి వెళ్లి ఓబులేసు మృతదేహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, మేకల శ్రీనివాసుల యాదవ్ (మిట్ట(శీను), స్థానిక ఎంపిటిసి చంద్రభాన్సుర్ రెడ్డి, గంగాడం కిషోర్ కుమార్ రెడ్డి ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# తాగునీటి కష్టాలు ఇలా.. పట్టకపోతే ఎలా..!

**ప్రజాశక్తి - ఖాజీపేట**

వేసవి ప్రారంభ దృష్ట్యా తాగు నీటి సమస్యపై ముందస్తు చర్యలు చేపట్టాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తాగు నీటికి అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది. భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో అడుగంటాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో తాగునీటికి పూర్తి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాడి రైతులు పశువులకు నీరు పెట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. చెరువులు, నదులు, కుంటలలో చుక్క నీరు లేక వెల వెలబోతున్నాయి. ప్రజల తాగునీటికి సైతం కష్టాలు పడాల్సి వస్తోంది. మండలం పరిధిలోని పుల్లూరు దళితవాడలో తాగునీటికి ఆ ప్రాంత ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి మోటర్లలో జలాలు ఇంకిపోవడంతో నీరందడం లేదు. స్థానికంగా ఉన్న నాయకులు స్పందించి తమ సొంత ఖర్చులు వెచ్చించి ట్యాంకర్ ద్వారా మంచినీటి సమస్యను తీరుస్తున్నారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నా ప్రభుత్వం కానీ, అధికార యంత్రం గాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా వారు స్పందించి గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

# రాష్ట్ర ప్రజలను నిరాశపరిచిన మోడీ ప్రసంగం

**పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి**

**ప్రజాశక్తి - వేంపల్లె**

ఆదివారం జరిగిన ప్రజాగళం సభలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాష్ట్ర ప్రజలను నిరాశపరిచిందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిలుకలూరిపేటలో జరిగిన ప్రజాగళంలో ప్రధాని మోడీ రాష్ట్రానికి సంజీవని వంటి ప్రత్యేకహోదా గురించి ప్రస్తావించలేదన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ మాట లేదన్నారు. కడప జిల్లాలో సెల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఊసే లేదన్నారు. దుగ్గరాజపట్నం ఓడరేవు ప్రసక్తేలేదని ఆయన వివరించారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి అమరావతి రాజధాని గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రానికి వర ప్రసాదం అయిన పోలవరం జాతీయ ప్రాజెక్టు గురించి కూడా మాట్లాడక పోవడం దురదృష్ట కరమన్నారు. విశాఖ ఉక్కు, విశాఖ మెట్రో రైలు, విజయవాడ మెట్రో రైలు, విశాఖ రైల్వేజోన్, పెట్రోలు కెమికల్ ఇంజనీరింగ్‌పై కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం మళ్లీ ఎపికి తీరని ద్రోహం చేసిందని తెలిపారు. బిజెపితో వైసిపి పరోక్ష పొత్తు పట్టుకొందని, అందుకే మోడీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయలేదని చెప్పారు. కాంగ్రెసు అధికారంలోకి వస్తే వ్యవసాయ రుణాలు మాఫీతోపాటు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆభయం, మహిళలకు మహాలక్ష్మి పథకం, ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని అంశాలు అన్ని అమలు అవుతాయని తులసిరెడ్డి పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్‌రెడ్డి, రామకృష్ణ, సుబ్రమణ్యం, ఉత్తన్న, వినయ్, బాలం సుబ్బరాయుడు, అమర్ పాల్గొన్నారు.

# పేలవంగా సాగిన ప్రజాగళం సభ

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

బిజెపి, టిడిపి, జనసేన కలిసి ఆదివారం చిలకలూరిపేట వద్ద నిర్వహించిన ప్రజాగళం సభ అత్యంత పేళవంగా జరిగిందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్థానిక 36వ వార్డులో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం ముగించుకొని వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ పార్టీ నిర్వహించిన ఏ ఒక్క సిద్ధం సభకు ప్రజాగళం సభ సాటిరాదన్నారు. అనుకున్నదాని కన్న 25శాతం కూడా జనాలు హాజరు కాలేదన్నారు. సభకు విచ్చేసిన ప్రధాని సరిపోని వాళ్ల ఇంటికి వచ్చినట్లు హాజరయ్యారని అభిప్రాయపడ్డారు. ఎక్కడ కూడా అసెంబ్లీ ఎన్నికల గురించి ప్రస్తావించలేదన్నారు. కేవలం లోక్‌సభ ఎన్నికల గురించే ప్రసంగించారన్నారు. చంద్రబాబుది ఊసరవెళ్లి మనస్తత్వం, మోసగాడని ప్రధానికి తెలుసన్నారు. గతంలో చంద్రబాబు తనను తీవ్రవాది అని, ఇప్పుడు ప్రజాస్వామ్యవాది అంటున్నాడని, బాబుది రెండు నాల్కల ధోరణి అని మోడీకి తెలుసన్నారు. పవన్ అజెండా జగన్‌ను ఓడించడం అయితే చంద్రబాబు అజెండా రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం, ప్రధాని మోడీ అజెండా పార్లమెంట్ సీట్లు అధికంగా దక్కించుకోవడమని తెలిపారు. ఎవరికి వారు వేర్వేరు అజెండాతో పొత్తు పెట్టుకున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కాకుండా ముగ్గురి మూడు అవసరాలు ఒక చోటికి చేర్చాయన్నారు. ప్రజలు అన్నీ గమని స్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డికి మద్దతివ్వాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలో ఎక్కడా అసమ్మతి లేదన్నారు. టిడిపి అభ్యర్థి వరదరాజులరెడ్డి రాజకీయ నిష్క్రమణ ఊహించి దూరమై తమకు దగ్గరైనా వారు మళ్లీ వరద వద్దకు పోయారని, తమ బలం ఎక్కడా చెక్కుచెదరలేదని రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. ప్రచార కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అలవలపాటి అరుణ, రాచమల్లు సతీమణి రమాదేవి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటి బోర్డు మెంబర్ కాకార్ల నాగశేషారెడ్డి, అలవలపాటి పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు



మాట్లాడుతున్న నూరుబాషా సంఘం చైర్మన్ ఒ.రసూల్

## వారికి ఓటు అడిగే హక్కు లేదు

**రాష్ట్ర నూరుబాషా సంఘం చైర్మన్ ఒ.రసూల్**

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలను తమకు ఓటు వేయమని అడిగే హక్కు జనసేన, బిజెపి, టిడిపిలకు లేవని రాష్ట్ర నూరుబాషా సంఘం చైర్మన్ ఒ.రసూల్ పేర్కొన్నారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో ఆ పార్టీలకు చెందిన నేతలు పవన్‌కల్యాణ్, చంద్రబాబు, నరేంద్ర మోడీ వెంకన్న స్వామి సాక్షిగా ప్రత్యేకహోదా ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. ప్రత్యేకప్యాకేజీ ఇస్తామని చెప్పి ఇవ్వకపోగా రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది ఆ ముగ్గురేనని విమర్శించారు. తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటరు తనకు ఓటు వేయాలని జగన్ అడుగుతున్నారని, ఇదే నినాదంతో ఆ మూడు పార్టీల నాయకులు ఓట్లు అడగాలని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దర్బార్, మోహన్, బాబా అంజి, ముస్తఫా పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**ప్రజాశక్తి - వేంపల్లె**

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని సిడిపిఒ సునీత పేర్కొన్నారు. మండలంలోని అలవలపాడు-1 అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పాఖ్వడా కార్యక్రమం నిర్వహించారు. బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత, పిల్లల్లో లోప పోషణ, పరిసరాల శుభ్రత, నీటి సంరక్షణ, పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణ వంటి వాటిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గర్భం ధరించినప్పటి నుండి బిడ్డకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు పోషణతోపాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ ఎం రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్న, అంగన్వాడీ కార్యకర్తలు త్రివేణి, నాగేశ్వరి, అంగన్వాడీ సహాయకురాళ్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు సమానమే

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

తమకు అన్ని రాజకీయ పార్టీలు సమానమేనని ప్రొద్దుటూరు ఎన్నికల అధికారి కౌసర్ భాను పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆమె నియోజకవర్గ పరిధిలోని సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నిక కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. అన్ని రాజకీయ పక్షాలు ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా సక్రమంగా తమ బాధ్యతలు నిర్వహించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో గొడవలు జరగకుండా ప్రశాంత ఎన్నికలకు రాజకీయ పక్షాలు, ప్రజలు సహకరించాలని కోరారు. సువిధ యాప్‌ను అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సందేహాలున్నా నోడల్ అధికారిని సంప్రదించాన్నారు. పట్టణం నలుమూలల నాలుగు చెక్‌పోస్టులు, కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ్‌రెడ్డి, తహశీల్దార్ విద్యాసాగర్, డిఎస్‌పి డి.మురళీధర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అజయ్ బాబు, ట్రైనింగ్ ఆఫీసర్ ప్రత్యూష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇఆర్ఓ కౌసర్ భాను

## పార్టీ సస్పెండ్ చేసిందనడం అవాస్తవం

**5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి**

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి తన ప్రసంగంలో తరచు తనను వైసిపి సస్పెండ్ చేసిందని చెప్పడం అవాస్తవమని 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ సస్పెండ్ చేసిందనడానికి ఎలాంటి ఆధారాలు లేవన్నారు. వారం క్రితం పార్టీ పెద్దలు సజ్జల రామకృష్ణారెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారి ధనుంజయరెడ్డి తనతోపాటు కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డిని, 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాషాను పిలిచి మాట్లాడారన్నారు. సస్పెండ్ చేసి ఉంటే ఎందుకు మాట్లాడుతారని ప్రశ్నించారు. పార్టీ పెద్దల చర్చల సందర్భంగా ప్రొద్దుటూరు టికెట్ రాచమల్లుకిస్తే ఒక సీటును కోల్పోతామని చెప్పామన్నారు. తనను పార్టీ నుండి సస్పెండ్ చేశామని పదేపదే చెబుతున్న రాచమల్లును ప్రొద్దుటూరు ప్రజలు శాశ్వితంగా రాజకీయాల నుండి సస్పెండ్ చేస్తారన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్యేగా రాచమల్లు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా తాను ఉన్నామని.. అప్పుడు పార్టీ ప్రతిష్ట కోసం తాను ఎంతో కష్టపడ్డానని వివరించారు. కేసులతో పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరిగానన్నారు. జగన్, అవినాష్‌రెడ్డిలపై అభిమానంతో అంకిత భావంతో పార్టీ కోసం పని చేశానన్నారు. అప్పుడు రాచమల్లు విశ్రాంతిగా రోజులు గడిపారని గుర్తు చేశారు. ఈరోజు పవర్‌లోకొస్తూనే మాలాంటి వారిని దూరం చేసి చెంచాగిరి చేసే వారిని దగ్గర పెట్టుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌ను దూరం చేసుకోవడంతో పక్క నియోజకవర్గాల్లో బిసిల సభ పెట్టుకుంటూ తిరుగుతున్నారన్నారు. తమ రాజకీయ పయనాన్ని ఆత్మీయులు, అభిమానులతో త్వరలో చర్చించి ప్రకటిస్తామని మురళీధర్‌రెడ్డి అన్నారు.



# కంపచెట్లు తొలగించండి మహాప్రభో..

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 1వ కౌన్సిల్ వార్డు ప్రకాష్ నగర్‌లో రోడ్డుపై కంపచెట్లు అల్లుకుపోతున్నా అధికారులకు పట్టడంలేదు. అవి రోడ్డును పూర్తిగా మూసేస్తూ ఏపుగా పెరుగుతున్నాయి. రాత్రి సమయంలో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని స్థానికులు వాపుతున్నారు. ఇళ్ల మధ్యలో కంపచెట్లు పెరుగుతున్నా అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఖాళీ స్థలాలు, ఇళ్లు అంటూ ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్నారే తప్ప, ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి కంప చెట్లను తొలగించాలని అధికారులను కోరుతున్నారు.



రోడ్డుపై అడ్డంగా పెరిగిన కంపచెట్లు



కుమారకాలువ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

## ఓటు స్వచ్ఛందంగా వేసుకోవచ్చు

**ప్రజాశక్తి - చక్రాయపేట**

మే 13న జరిగే ఎన్నికల్లో ఓటును స్వచ్ఛందంగా వేసుకోవచ్చని కలెక్టర్ విజయ్‌రామరాజు ప్రజలకు సూచించారు. మండలంలో సమస్యాత్మక పోలింగు కేంద్రాలైన సిద్ధారెడ్డిగారిపల్లె, కుమార్ కాలువ పోలింగ్ బూత్‌లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ ఎవరైన అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ, తహశీల్దార్, ఎస్ఐ వినోద్‌కుమార్, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత విద్యకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

**ప్రజాశక్తి - వేంపల్లె**

ఉచిత విద్య హక్కు చట్టం-(12-1)సి 2009 ప్రకారం 2024-25 విద్య సంవత్సరానికిగాను ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పేద వర్గాల విద్యార్థులకు 25 శాతం మేరకు అన్ని ప్రయివేటు పాఠశాల్లో ఉచిత విద్య అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 25లోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అనాథ పిల్లలకు, హెచ్ఐవి పిల్లలకు 5 శాతం, షెడ్యూల్డ్ కులాలకు 10 శాతం, షెడ్యూల్డ్ తెగలకు 4 శాతం, బలహీన, మైనార్టీ వర్గాల పిల్లలకు 6 శాతం ప్రవేశాలు ఉంటాయన్నారు. విద్యార్థులు ప్రయివేటు పాఠశాల్లో విద్యను అభ్యసించడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## నేడు రెడ్యం వైసిపిలో చేరిక

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ఎపిఎస్ ఆర్‌టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డితోపాటు ఆయన సోదరులు, బంధువులు మంగళవారం మధ్యాహ్నం వైసిపిలో చేరనున్నారు. ఆ మేరకు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మైదుకూరు వనిపెంట రోడ్డులోని డిసిఎల్ కల్యాణమండపంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, సురేష్ బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌తోపాటు పలువురు నాయకులు హాజరు కానున్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా వైసిపి అభిమానులు, రెడ్యం కుటుంబ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు.



ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

## 15వ వార్డులో గడప గడపకూ ప్రచారం

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

పులివెందుల మునిసిపాలిటీ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, వైఎస్ అవినాశ్‌రెడ్డికి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని నాయకులు కోరారు. 15వ వార్డులో సోమవారం గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ బొగ్గిటి డేనియల్ పురుషోత్తం, లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి కీష్ణమూర్తి, కో-ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్, సూరి(సూర్యనారాయణ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి గడపకు జగనన్న ప్రభుత్వంలో జరిగిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అంబకపల్లి అంజి, తాలూకా నూరు బాషా సంఘ అధ్యక్షుడు ఫక్రుద్దీన్ వీరయ్య, సుధాకర్, అజరయ్య, మధు, వెంకటస్వామి, సుమిత్ర, మహేష్, సలీం బాబు, యోహన్, శ్రీను, తేజ, నాగరాజు, భార్గవ్, బాలు పాల్గొన్నారు.




మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

స్థానిక నెహ్రూ రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్-2,3 ఆధ్వర్యంలో నరసింహపురం, పోట్లదుర్తి గ్రామంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కళాశాల ప్రెసిడెంటు జి.సుదర్శనరెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడ చెట్లతోనే ఆధారపడి ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.నాగరాజ, ఎస్.పి.యాసిన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.రామలక్ష్మిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

**ప్రజాశక్తి - మైదుకూరు**

విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో కూడా భాగస్వాములు కావాలని మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని భూమాయపల్లిలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాంపులో పాల్గొనాలని, ప్రస్తుతం 50 మందికి మాత్రమే అవకాశం ఉన్నందున నమోదు చేసుకున్న విద్యార్థులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ సేవా సంస్థ అనేది చదువులో ఒక భాగమన్నారు. పని అనుభవం, సమాజ సేవలో విద్యార్థులను మరింత ముందుకు తీసుకుపోవడానికి వారిలో సేవ భావాన్ని పెంపొందించడానికి, జాతీయ నిర్మాణాన్ని, దేశభక్తిని సమాజ సేవను పెంపొందిస్తాయన్నారు. మొదటి రోజు భూమాయపల్లి ఎంపిపి ఎలిమెంటరీ స్కూల్ పరిసర ప్రాంతంలో శుభ్రపరిచారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి నరసింహారావు, స్కిల్ హబ్ ఫ్యాకల్టీ శివ కేశవ పాల్గొన్నారు.



సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు